బాలసాహితి

బంగారు పిట్ట

చావలి సాంబశివరావు

అనగనగా ఒక రాజుగారు ఉండేవారు. ఆయనకి ఒక చక్కని తోట ఉంది. ఆ తోటలో ఒక మంచి ఆపిలుచెట్టు ఉంది. ఆ ఆపిలు చెట్టు బంగారు ఆపిలు పండ్లు కాసేది. రాజుగారు పాపం ఆ ఆపిలుపండ్లు తినాలని ఎంతో ఉబలాటపడేవాడు. కాని సరిగ్గా ఆపిలుపండు పండే సమయానికల్లా, అది రాత్రికి రాత్రే మాయమవుతుండేది. అందుచేత రాజుగారు తోటమాలిని రాత్రిళ్ళు కూడా చెట్టుకి కావలా కాయమన్నారు.

వృద్ధుడైన ఆ తోటమాలి తను వెళ్ళటానికి బద్ధకించి, కావలాకి తన పెద్దకొడుకు, భీముని పంపాడు. తోటమాలి పెద్దకొడుకు అర్ధరాత్రి అయ్యేసరికల్లా పాపం నిద్రపోయాడు. ఆ రాత్రి కూడా ఒక ఆపిలుపండు మాయమైంది. మర్నాడు తోటమాలి రెండో కొడుకు, సోము కావలాకి వెళ్లి తన అన్నలాగే నిద్రపోయాడు. ఆవాళ కూడా మరొక పండు మాయమైంది. మూడోనాటి రాత్రి తోటమాలి మూడోకొడుకు, రాము తను కావలాకి వెళతానని బయల్దేరాడు. "వద్దు నాయనా, నీవు వెళ్లవద్దు!" అన్నాడు తోటమాలి, తన చిన్నారి కొడుకుకి ఏదైనా కీడు సంభవిస్తుందని భయపడి.

కాని పట్టుదలగల రాము ఆ నాటిరాత్రి కావలాకి పోయి మెలుకువగా చెట్టుక్రింద పడుకొన్నాడు. ఒక రాత్రివేళ ఏదో సుతిమెత్తని చప్పుడు విన్పించింది. ఇంతలో ఒక బంగారు పిట్ట అక్కడ వాలింది. అది ఒక ఆపిలుపండు ముక్కుతో పొడుస్తోంది. రాము వెంటనే గురి చూచి పిట్టమీదికి ఒక బాణం వదిలాడు. పిట్ట బాణపుదెబ్బ తప్పించుకుని ఎగిరిపోయింది. కాని పిట్ట ఈక ఒకటి క్రిందపడింది.

మర్నాడు రాము తెచ్చిన బంగారుపిట్ట ఈక చూచి రాజు ముచ్చటపడి, "నాకు ఆ బంగారు పిట్ట కావాలి. దాన్ని తెచ్చినవానికి నా రాజ్యంలో సగభాగం ఇస్తాను" అని ప్రకటించాడు.

* * *

బంగారుపిట్ట వెదికి పట్టుకు రావటానికి తోటమాలి పెద్దకొడుకు భీముడు అన్నిహంగులతో బయల్దేరి వెళ్లాడు.

బంగారుపిట్ట ఎక్కడ ఉంటుందో ఎవరికిమాత్రం ఏం తెలుసు? భీమునికి మాత్రం తెలుసా? తెలియదు. దారి తెన్నూ తెలియకుండా అతను ఉత్తరపు దిక్కుగా ప్రయాణించాడు.

కొద్ది రోజులకి అతడు ఒక అడవి చేరుకున్నాడు. అడవిగుండా పోతోంటే అతని కొక నక్క ఎదురైంది. అతడు ఆ నక్కను చంపటానికి విల్లు ఎక్కుపెట్టాడు.

అప్పుడు నక్క అందిగదా, "ఓ పిచ్చివాడా, ఆగు. నీకు నేను ఉపకారం చేయటానికి వచ్చాను. మరి నన్ను చంపుతావా?"

'నాకు బంగారుపిట్ట కావాలి. అదిఎక్కడుందో చెప్పు' అన్నాడు భీముడు.

"నువ్విప్పుడు తూర్పు దిక్కుగా నడక సాగించు. కొంతదూరం పోయాక, నీకు రెండు పూటకూళ్ల యిండ్లు కనబడతాయి. అందులో ఒకటి చాలా సామాన్యంగాను ఎంతో నిరాడంబరంగానూ ఉంటుంది. అక్కడ నీకు రొట్టె కాసిని మంచినీళ్లు మాత్రం దొరుకుతాయి. దానికి ఎదురుగా వున్న పూటకూళ్ళ యిల్లు చాలా ఆడంబరంగా వుండి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. అక్కడ నీకు ఖరీదుగల మంచి ఆహారం దొరుకుతుంది. త్రాగటానికి మద్యం కూడా ఉంటుంది. అక్కడ పోకిళ్లా పురు

షుల్లు త్రాగి తందనాలాడుతుంటారు. కాని నీవు ఆ పూటకూళ్లింటికి పోవద్దు. దానికి ఎదురుగా ఉండే నిరాడంబరమైన యింట్లోనే బస చేయి. ఆ యింటి ఆసామీ నీకు బంగారు పిట్ట జాడ చెపుతాడు." అని చెప్పింది నక్క. చెడ్డ స్వభావంకల భీముడు నక్కను చంపబోయాడు. కాని నక్క తప్పించుకొని పారిపోయింది.

నక్క చెప్పినవిధంగా భీముడు ఆ రెండు పూటకూళ్ళ యిండ్లవద్దకు చేరుకున్నాడు. నిరాడంబరంగా ఉన్న ఆపూరిగుడిసెలోకి వెళ్లటానికి మనస్కరించక, భీముడు దానికి ఎదురుగాఉన్న ఆకర్షణీయమైన భవనంలోకి దారి తీశాడు. అక్కడ సుష్టుగా తీయని పదార్థాలతో భోంచేసి, మద్యం తాగి, తను వచ్చిన పని మర్చిపోయి గాఢ నిద్రలో మునిగిపోయాడు భీముడు. మర్నాటినుంచి తన తల్లిదండ్రుల సంగతికూడా మరచిపోయి, అయోమయంగా అక్కడే తిని, త్రాగి, తందనాలాడుతూ ఉండిపోయాడు.

తోటమాలి రెండోకొడుకు సోము, అన్న జాడ తెలుసుకునేందుకు బయల్దేరి, సరిగ్గా మునుపు తన అన్న చేరుకున్న అడవి చేరాడు. అక్కడ అతనికి నక్క అగపడి, భీముడికి జరిగిన శాస్తి తెలియజెప్పి, "నీవైనా నా మాట విని ఆ పూరిగుడిసెలో బస చేయి. నీకు ఆ యింట్లోవాళ్లు బంగారుపిట్ట జాడ చెపుతారు. పిట్టను సంపాదించుకో!" అని హితబోధ చేసింది.

"సరే" అని సోము ఆ యిండ్లను చేరుకొన్నాడు. తన అన్నలాగే వ్యామోహంలో పడి, పూరి గుడిసెలోకి పోకుండా సుందరభవనంలోకి వెళ్లాడు. అక్కడ అన్నలాగే తాగి తందనాలాడటంలో మునిగిపోయాడు.

* * *

అన్నలకోసం వెదుకుతూ తోటమాలి మూడో కొడుకు రాము ఆ అడవిగుండా వెడుతున్నాడు. నక్క కనిపించింది. తన అన్నలాగా రాము నక్కను చంపటానికి యత్నించలేదు.

"ఓ అబ్బాయ్! మీ అన్నలు 'ఫలానా' చోట ఉన్నారు. నీవుగాని వాళ్ళని మంచి మార్గంలో పెడదామని ప్రయత్నించకు. ఎందుచేతనంటే, నీవు ఆ భవనంలో కాలు పెట్టితే నీవూ వాళ్ళలాగే సోమరివి త్రాగుబోతువి అవుతావు. కాబట్టి, నేను చెప్పినమాట విని ఆ భవనం వైపు కన్నెత్తి చూడకుండా దానికి ఎదురుగా ఉన్న పూరిగుడిసెలోనే బస చేసి, ఈ రాత్రి అక్కడే పడుకో. తెల్లవారి నేను నీకు బంగారుపిట్ట జాడ చెవుతాను." అని చెప్పింది నక్క రాముతో.

నక్క చెప్పిన ప్రకారం, రాము ఆ రాత్రి పూరిగుడిసెలోనే నిద్రించాడు. తెల్లవారుతూండగా నక్క వచ్చి రాముని లేపింది. "నువ్వు నా తోకమీద కూర్చో. నిన్ను నేను బంగారు పిట్టవద్దకు తీసుకుపోతాను" అంది. రాము అట్లాగే చేశాడు.

రయ్యిమని పరుగెత్తి నక్క నిమిషంలోకి రాముని ఒక తోటలో దించింది. నక్క సలహా ననుసరించి రాము తోటమధ్య వున్న పొదరింట్లోకి జొరబడ్డాడు. అక్కడ, పాతబడిపోయి అందవికారంగాఉన్న ఒక పంజరంలో బంగారుపిట్ట ఉంది. ఆ పంజరం ప్రక్కనే మరొక బంగారు పంజరం తళతళ మెరుస్తూ ముచ్చట గొల్పుతోంది.

రాము బంగారు పిట్టని బంగారు పంజరంలో పెడదామనుకున్నాడు. కాని నక్క చెప్పింది: అట్లా చేస్తే తనకి అపాయం సంభవిస్తుందని. కాని అంతమంచి పిట్టని ఆ వెధవ పంజరంలో ఉంచటమా?

రాము పిట్టని బంగారుపంజరంలో పెట్టాడు. పిట్ట అదోరకంగా కూసింది. ఎక్కడ దాక్కొని ఉన్నారో ఏమో, వెంటనే ఓ పాతిక మంది సిపాయిలు రాముని చుట్టముట్టారు.

ఆ దేశపు రాజుగారి ఎదుట రాముని విచారణకు పెట్టేరు. చివరికి ఆ రాజుగారు ఒక షరతుమీద రాముని వదులుతామన్నారు. ఆ షరతు ఏమంటే: వాయువేగంతో పరిగెత్తే పంచకల్యాణిగుర్రాన్ని

"గ్రామ్యములకు, దేశ్యములకు భేదము వివరింపుము," అని పరీక్షాపత్రంలో ప్రశ్న.

దానికి ఒక విద్యార్థి సమాధానము:- "దేశ్యములనగా ఇవి కొద్దిగానే యుండును. ఉదా: హిందూ దేశము, అమెరికా దేశము, ఆంధ్ర దేశము. గ్రామ్యములనగా చాలా యుండును. ఉదా:- కంకిపాడు, పామర్రు, నందిగామ, జగ్గయ్యపేట మొదలైనవి."

చక రాము ఆ రాజుగారికి తెచ్చి యిస్తే, బంగారుపిట్టని అతనికి బహుమతిగా యిస్తారు. లేకపోతే అతన్ని చంపేస్తారు.

రాము విచారంగా ఉన్నాడు. నక్క అతన్ని రక్షించటానికి వచ్చింది.

“నా మాట విని నే చెప్పినట్లు చేస్తే, ఈ బాధ అంతా లేకపోను. సరే, అయిందేదో అయింది. యికనైనా జాగ్రత్తగా ఉండు. నా తోకమీద కూర్చో. నిన్ను పంచకల్యాణివద్దకు తీసుకుపోతాను.” అంది నక్క. రాము సంతోషంగా నక్క తోకమీద కూర్చున్నాడు

కన్ను మూసి తెరిచేసరికల్లా నక్క ఒక గుర్రపుశాలవద్ద ఆగింది. గుర్రపుశాలలో ఒకమూల పంచకల్యాణిగుర్రం గడ్డి కొరుకుతోంది. అది రాత్రిసమయం కావటంచేత కాపలావాళ్లు నిద్రిస్తున్నారు.

నక్క సలహాప్రకారం రాము పంచకల్యాణిని సమీపించాడు. పంచకల్యాణి ఎంత అందంగా ఉందో దాని వీపుమీద వున్న జీను అంత అసహ్యంగా ఉంది—చిరిగిపోయి మురికితో. ప్రక్కన వున్న స్తంభానికి ఒక మంచి క్రొత్త జీను తగిలించివుంది. ఉత్సాహంతో రాము క్రొత్త జీను గుర్రంమీద వేశాడు. “పాత జీను తొలగించవద్దు” అని నక్క చెప్పిన మాట పాపం రాము మరచాడు. క్రొత్త జీను అలంకరించగానే పంచకల్యాణి తమాషాగా సకిలించింది. నిద్రిస్తున్న సిపాయిలు లేచారు. రామును బంధించి, తమ రాజువద్దకు తీసుకుపోయారు.

కృష్ణవేణి

మధురాంతకం రాజారాం

బిరబిరా చరచరా ముందునకు సాగేవు
చివరకా మున్నీట మాయమైపోయేవు
పరుగు లిక చాలునే మా కృష్ణవేణీ!
కరుణించవే మమ్ము నిత్యకల్యాణీ!

తెలియదటవే నీకు మున్నొక్కనాడు
కలిమిలో పేరొందె మా తెలుగునాడు
తొలగిపోయిన వెనుక ఆ గొప్పసిరులు,
అలముకొన్నవి తల్లి చీకటుల తెరలు!

పారతంత్ర్యము బాపి మొన్న నేగదవే
స్వాతంత్ర్యభానుండు వెలుగసాగినది!
తనవారిమేలుకై నిన్ననే గదవే
తెనుగన్న వేరుకాపురము పెట్టినది!

ముంగారుపంటలో బంగారుసిరుల
సింగారములు మరల సంతరింపంగ
నిలిచాడు కార్యరంగమున నాభాశ
నిరుపమానందాన **ఈవె! కేలూత!**

భీమానదీ తుంగభద్రలం గూడి
భీషణార్భటులతో గట్టులనొరసి
ప్రవహించి జలధిపాలైన దిక చాలు
నవజీవనానంద మొసగి మమ్మేలు!

రాజుగారు రామును “నీకేం శిక్ష విధించమంటావ్?” అన్నారు.

రాము మౌనం వహించాడు.

“సరే, నీకే శిక్షా వద్దు గాని మాకో ఉపకారం చేస్తే నిన్ను వదిలేస్తాము. అంతే కాదు - నువ్వు కోరిన ‘పంచకల్యాణి’ని కూడా బహూకరిస్తాము......” అన్నాడు రాజు.

“ఏమిటి రాజా మీకు నేను చేయగల ఉపకారం!” అన్నాడు రాము.

“ఇక్కడికి పడమరదిశగా పోతే, సప్తసముద్రాల అవతల ఒక ఉద్యానవనం కన్పిస్తుంది. అందులో సుందరాంగియైన రాకుమారి ఉంటుంది. ఆమెని మాకు లభింపచేస్తే, మా పంచకల్యాణిని నీవు నిర

ఛ్యంతరంగా తీసుకోవచ్చు" అన్నాడు రాజు.

రాము నక్కతో "కర్తవ్యమేమిటని?" అడిగాడు.

"ఏముంది, నా తోకమీద కూర్చో" అన్నది నక్క.

నక్క, రాము సప్తసముద్రాలు దాటి ఉద్యానవనం చేరుకున్నారు.

ఉద్యానవనంలో రాకుమారి జలక్రీడ లాడుతోంది. రామును చూచి ఆమె మోహించింది. కొంతతడవు రామూ రాకుమారీ ఉద్యానవనంలో విహరించారు.

"మా రాజ్యానికి పోదామా?" అన్నాడు రాము.

"అలాగే" నన్నది రాకుమారి.

"పద—" అని ముందడుగేశాడు రాము.

"మా అమ్మా నాన్నల్ని చూచి వస్తాను" అంది రాకుమారి.

ఆమెను తల్లిదండ్రులవద్దకు పంపితే తనకి ప్రమాదమని నక్క చెప్పింది. అందుచేత, "చెప్పక్కర్లేదులే, రా పోదాం"అన్నాడు రాము కఠినంగా.

రాకుమారివదనం వివర్ణమైంది. ఆమె కళ్లనుంచి కన్నీటి బిందువులు జలజలా రాలసాగాయి. రాము మనస్సు వెన్నవలె కరిగింది.

"సరే, నీ తల్లిదండ్రుల్ని చూచి త్వరగా రా" అని ఆమెను పంపాడు.



వారికి డ్యూమెక్స్‌ను యిచ్చి వారెట్లు పెరుగుదురో చూడండి!

రాకుమారికోసం నిరీక్షిస్తున్న రాముని రాజభటులు చుట్టుముట్టి తమ రాజు ఎదుట నిలబెట్టారు.

"నువ్వు మా రాకుమారిని అపహరింప యత్నించావు. ఇది ఘోర నేరం. దీనికి మరణమే శిక్ష. కాని నిన్ను చూస్తే నాకు జాలి కలుగుతోంది. కాబట్టి నీకు కష్టమైన పని చెప్తున్నాను. విను...మా రాజ్యానికి తూర్పుగా ఒక పెద్దకొండ ఉంది. ఆ కొండ ఉండటంమూలంగా నేను ఉదయిస్తున్న సూర్యుణ్ణి చూడలేకపోతున్నాను. అడ్డుగా వున్న ఆ కొండని నీవు పెకలించి అవతల పెట్టు. నిన్ను వదిలేస్తాను. అంతే కాదు - నా కూతుర్ని నీకిచ్చి వివాహం చేస్తాను." అన్నాడు ఆ రాజు.

గొప్ప సమస్యే!

"ఏం చేయమంటావు మిత్రమా? నీమాట వినక చెడిపోయాను..." అన్నాడు రాము పశ్చాత్తాపంతో దీనంగా.

"పిచ్చివాడా, భయపడకు. ఈ రాత్రి హాయిగా నిద్రపో. ఆ పని అంతా నేను చూచుకుంటాలే" అంది నక్క.

ఆ రాత్రికి రాత్రే నక్క ఆ పెద్దకొండని అక్కడినుంచి తొలగించింది. రాము తెల్లవారి లేచి తన మిత్రుడు చేసిన సాహసకార్యం చూచి ఆశ్చర్యపోయాడు.

తను చెప్పిన పని అంత తేలిగ్గా నెరవేర్చిన రాముకి, రాజుగారు తన రాకుమారినిచ్చి వివాహం చేసి, ఎన్నో బహుమతులు కానుకలుగా యిచ్చి గౌరవంగా సాగనంపాడు.

* * *

రాము రాకుమారి, నక్కతోక

మీద కూర్చున్నారు. మహా వేగంతో నక్క పంచకల్యాణిఉన్న చోటికి వారిని చేర్చింది.

ఆ దేశపు రాజుగారితో, ఇదిగో మీరు కోరిన రాకుమారి!" అన్నాడు రాము.

రాకుమారి రాజు చెంత నిల్చుంది.

"పంచకల్యాణిని మీరు తీసుకో వచ్చు" అన్నాడు రాజు.

రాము పంచకల్యాణిమీదికి ఉరికి, చేయి అందించి రాకుమారిని తన గుర్రంమీదికి లాక్కున్నాడు. ఇక వాయువేగంతో పంచకల్యాణి దౌడు తీసింది.

రాము, రాకుమారీ, బంగారు పిట్ట ఉన్న స్థలానికి చేరుకున్నారు.

ఆ దేశపు రాజుగారితో "ఇదిగో నండి, మీరు కోరిన పంచకళ్యాణి. బంగారుపిట్టని యిస్తారా?"అన్నాడు రాము.

రాము యింకా గుర్రం దిగలేదు.

"అలాగే"అన్నాడు రాజుగారు.

ఒక భటుడు బంగారుపిట్టని పంజరంతోసహా రాముకి అందించాడు.

పిట్టని అందుకుని "భల్!" అన్నాడు రాము.

దుమ్ము రేపుకుంటూ పంచకళ్యాణి గాలికంటే వేగంగా పరుగెత్తింది. ఈ ఉపాయమంతా ముందుగా నక్క రాముకి చెప్పింది. నక్క పాపం రాముకి చాలా సాయపడింది.

కొంతదూరం వచ్చాక రామూ రాకుమారీలు, నెమ్మదిగా నిర్భయంగా స్వారిచేయసాగారు.

"మిత్రమా! యిక సెలవా?" అంది నక్క.

"వెళ్లిరా మిత్రమా! నీ మేలు మరువలేను. నీ ఋణం నేను తీర్చుకోలేను" అన్నాడు రాము.

"ఎందుకు తీర్చుకోలేవూ? నేను కోరిన పని చేస్తావా?"అంది నక్క.

"ఏమిటి?" అన్నాడు రాము.

"నా కాళ్లు నీ ఖడ్గంతో నరికేయి" అంది నక్క.

"అమ్మో! అంత పని నేను చేయలేను. నా మిత్రునికి నేను కీడు చేయలేను" అన్నాడు రాము.

"సరే, వస్తాను" అని నక్క ఎక్కడికో వెళ్ళిపోయింది. పోతూ, "దారిలో నీవు నీ అన్నలను చేరదీయకు. చేరదీశావా, నీకు హాని తప్పదు. జాగ్రత్త!" అని రాముని హెచ్చరించింది.

రాము రాకుమారి కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ ప్రయాణం చేస్తూ తమ దేశానికి వస్తూండగా, దారిలో ఆ రెండు పూటకూళ్ళ యిళ్లవద్దా, రాము అన్నలు గుర్తు పట్టలేనంతగా మారిపోయి బికారుల్లాగా తిరుగుతున్నారు. రాము వాళ్ళను గుర్తించి, జాలి తలచి తనతో రమ్మన్నాడు. వాళ్లు రాముతో బయలుదేరారు.

కొంతదూరం వచ్చాక వాళ్ళకి దారిలో ఒక చిన్న సరస్సు తగిలింది రాముఅన్నలు అక్కడ ఆగి విశ్రాంతి తీసుకుందామన్నారు.

"నీ ప్రయాణంలో నీటిదరిగా నీవు ఆగవద్దు" అని నక్క సలహా యిచ్చి వుండటంచేత, రాము అక్కడ ఆగటానికి నిరాకరించాడు. కాని అన్నల బలవంతంమీద అతడు అక్కడ ఆగక తప్పలేదు.

ఆహారం తీసుకున్నతర్వాత అన్నదమ్ములు నీటికోసం సరస్సులో దిగారు. సమయం చూచి దుష్టులైన అన్నలిద్దరూ తమ తమ్ముని, రాముని, సరస్సులోకి త్రోశారు. రాము సరస్సులో పడిపోయాడు.

ఆ విధంగా తమ్మునికి హాని కలిగించిన అన్నలిద్దరూ రాకుమారితో పంచకల్యాణిమీద స్వారిచేసి తమ దేశం చేరుకున్నారు.

రాజుగారితో తామే అష్ట కష్టాలు పడి, బంగారుపిట్టను సాధించుకొచ్చామన్నారు.

రాజుగారు యిదంతా నమ్మి, వాళ్ళిద్దరికీ బ్రహ్మాండమైన సన్మానం జరిపి, వారికి తన రాజ్యంలో సగభాగం యిచ్చాడు.

అంతా బాగానే ఉంది. కాని పంచకల్యాణి ఆహారం ముట్టదు. రాకుమారి కన్నీటి కాలువకు అంతులేదు.

ఇదిట్లా ఉండగా అక్కడ సరస్సులోపడ్డ రాముని నక్క రక్షించింది. రాము తన మాటప్రకారం చేయనందుకు అతన్ని మంద

(49-వ పేజీ చూడండి)

గడియారము
రు.6/-మాత్రమే.

15 జ్యూయల్స్
10 సం॥ గ్యారం
టితో రైకగలి
రు 6/- కడి
యారము కడ
పొందండి
సంబంధింపులు ఇంగ్లీషులో వ్రాయుము
HillmanTradingCo (A.P.W)
P Box No 1099 Delhi

ఇది మరీ వింతగా, ఆశ్చర్యంగా తోచింది: ఏమిటి అక్కడ గోదావరి దాటినవెంటనే మూట నువ్వు మోయాలన్నాడు. ఇక్కడ గోదావరి దాటగానే నువ్వు మోయడం ఏమిటీ అంటున్నాడు అని ఆలోచించాడు!

"లక్ష్మణా! ఇది నీ తప్పు కాదు! నిన్ను క్షమించడానికి! అటు గోదావరి అవతల మహాభక్తితో మూట నెత్తిని పెట్టుకొచ్చావు - ఇటు గోదావరి దాటిన తరవాత అంతభక్తితోను మూటను తీసుకున్నావు! దీనికంతకూ కారణం ఆ గడ్డలోనే ఉంది. ఇది నీతప్పు కాదు" అన్నాడు శ్రీరామచంద్రుడు!

నాటినుంచీ ఆ ప్రదేశం "లక్ష్మణ గడ్డ" - అని గొప్పపేరు పొందింది! ★

ప్రస్ఫుటమైన శబ్దగ్రహణమునకు

ఝంకార్ రేడియో

(విల్లావారి యాజమాన్యమున తయారైనవి)

కోరండి



POPULAR

వరసమైనధరలో ప్రఖ్యాతిగాంచిన రేడియో అన్నిస్టేషనులనుండి వినవచ్చును.
5 వాల్వులు, 3 బ్యాండులు అందమైన వాల్ నట్ కాబినెట్టు.
A.C., A.C./D.C., డ్రైబ్యాటరీలలో దొరుకును. ధర రు. 180/-

ఆంధ్రకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

టెరిటోరియల్ ఏజెన్సీస్,

పో. బా. నెం. 878, విజయవాడ - 2.
ప్రాతినిధ్యము లేనిచోట్ల ప్రతినిధులు కావలెను.

బంగారు పిట్ట

(47- వ పేజీ తరువాయి)

లించింది. రాముని తన తోకమీద కూర్చుండబెట్టుకుని, అతని దేశానికి సమీపంగా ఉన్న అడవిలో దించి, "ఇక నీవు క్షేమంగా నీ దేశానికి వెళ్లు. రాజుగారు నిన్ను ఆదరిస్తారు. సుఖంగా బ్రతుకు" అంది నక్క.

"నీ ఋణం వెయ్యి జన్మలెత్తినా తీర్చుకోలేను కదా!" అన్నాడు రాము.

"తీర్చుకోలేకేం? నా యందు నీకు నిజంగా స్నేహభావం వుంటే, నా కాళ్లు నరుకు. నాకదే చాలు" అంది నక్క.

విధి లేక రాము ఎలాగో నక్క కాళ్ళు నరికాడు.

విచిత్రం!

నక్క ఒక చక్కని రాకుమారుడుగా మారిపోయింది. ఆ రాకుమారు డెవరో కాదు—రాము వివాహమాడిన రాకుమారి అన్న! చిన్నతనంలో ఎప్పుడో తప్పిపోయి, శాపవశంచేత నక్కగా మారిపోయాడు. నేటికి శాపవిమోచనమైంది.

రాము తన బావమరిదితో తన దేశంలో అడుగుపెట్టాడు. వెంటనే రాకుమారి విచారం మానింది. పంచకల్యాణి ఆహారం ముట్ట నారంభించింది.

రాజుగారివద్దకు పోయి, జరిగినదంతా తూచా తప్పకుండా విన్నవించి, తనకు న్యాయం కలుగచేయవలసిందిగా ప్రార్థించాడు, రాము. రాజుగారు రాము అన్నలైన భీముసోములు చేసిన మోసం గ్రహించి వారలకు తగిన శిక్ష విధించాడు. రాముకు ఘన సన్మానం చేశాడు. తన రాజ్యంలో సగభాగం రాముకిచ్చి అతడిని ఎంతో గౌరవించాడు.

రాజ్యంతోను, రాకుమారితోను రాము సుఖంగా ఉన్నాడు.

బంగారు పిట్టతో ప్రొద్దు పుచ్చుతూ రాజు సుఖంగాఉన్నాడు.

బంగారు ఆపిలుపండ్లను స్వేచ్ఛగా భక్షిస్తూ బంగారుపిట్ట కూడా సుఖంగా ఉంది.

—"గ్రిమ్స్ ఫేరీటేల్స్" ★

"మా నాన్నకి రానురాను మరీ మతిమరుపు ఎక్కువౌతోంది."

"ఏం?"

"ఏమో మరి. పొద్దున్న ఊరెడదామని స్టేషనుకు వెళ్లాడు. అప్పుడు జ్ఞాపకం వచ్చిందట ఇంటిదగ్గిర రిస్టువాచి మరిచిపోయినట్టు. మళ్లీ ఇంటికి వచ్చి వాచి తీసుకువెళ్లడానికి టైముందో లేదోనని చేతికి ఉన్న వాచి చూసుకుని, ఇంకా టైముందిలే అనుకుని ఇంటికి వచ్చాడు." ★

మంచీ - చెడూ

వెల 2-0-0

పోస్టుఖర్చు ప్రత్యేకం

ఆంధ్రగ్రంథమాల,

మద్రాసు-1.